తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
14 సెప్టెంబర్ 2025
పేజీలు : 08




# త్వరలో హైదరాబాద్‌లో ఏఐ ఇన్నోవేషన్ హబ్

## పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

- బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం
- 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం
- రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇది ఎంఎస్ఎంఈలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ అనవచ్చు. ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంస్థలతో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు సమానమైన వేదికను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక యువ రాష్ట్రంగా దేశంలో తొలి ఎంఎస్ఎంఈ పాలసీ

మిగితా 7లో








### ఐటీ కంపెనీల సహకారంతో
# చెరువుల అభివృద్ధి

- మియాపూర్ పెద్ద కుడి చెరువు సుందరీకరణకు రూ.1.93 కోట్లతో శంకుస్థాపన
- చెరువు పరిరక్షణకు రాష్ట్ర, ప్రైవేట్ సంస్థల నిధులు
- మురుగునీరు కలవకుండా కాలువ నిర్మాణం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్‌లోని మక్త మహబూబ్‌పేట్ విలేజ్ పరిధిలోని పెద్ద కుడి చెరువు సుందరీకరణ మరియు అభివృద్ధి పనులకు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఎసి) చైర్మన్ అరికెపూడి గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ పనుల కోసం రూ. 1.93 కోట్ల అంచనా వ్యయం కేటాయించబడింది. మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన అరికెపూడి గాంధీ, పెద్ద కుడి చెరువు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థల నుంచి నిధులు కేటాయించామని తెలిపారు. భవిష్యత్ తరాలకు జలవనరుల పరిరక్షణ, ఆరోగ్యకరమైన జీవనం మరియు ప్రశాంత వాతావరణం అందించడం తన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాల సంరక్షణకు చెరువుల పునరుజ్జీవనం కీలకమని, ఈ దిశగా తాను నిర్ద్వంద్వంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చెరువు సుందరీకరణలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

పెద్ద కుడి చెరువులో మురుగునీరు కలవకుండా నీటి మళ్లింపు కాలువ (యుజిడి) నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో చెరువు కట్ట బలోపేతం, అలుగు మరమ్మతులు, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ నిర్మాణం వంటి పనులు ఉన్నాయి. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని అరికెపూడి ఆదేశించారు. చుట్టుపక్కల కాలనీల నుంచి వచ్చే మురుగునీరు చెరువులో కలవకుండా

లోపలి పేజీలో

## సినీ ఫక్కీలో నాటకీయ దొంగతనం

- 24 గంటల్లో నిందితుల అరెస్ట్
- 17 లక్షల 50 వేల రూపాయలను స్వాధీనం



లోపలి పేజీలో

### జర్నలిస్టుల ఆరోగ్యవంతమైన జీవితానికి
# ఐక్యత ఫౌండేషన్ కృషి

విజయవంతమైన సుంకిరెడ్డి-ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్..

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోపలి పేజీలో

## రైతుల యూరియా కష్టాలు తీర్చేది ఎప్పుడో..

- మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి
- దేశ చరిత్రలో యూరియా కోసం రైతుల తిప్పలు



లోపలి పేజీలో

## బీసీ నేత రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఈశ్వర్

## యువత స్వయం ఉపాధితో ముందుకు వెళ్లాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** యువత స్వయం స్వయం ఉపాధిని సృష్టించుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టూడియోను డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనసులోని భావాలను భావ్య ప్రపంచానికి తెలియజేయడానికి ఫోటోగ్రఫీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఫోటోగ్రఫీ అనేది ఎంతో నైపుణ్యమైన కళగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, అజాం, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, ఖయ్యూం, మహిళ నాయకురాలు త్రివేణి పాల్గొన్నారు.

## ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా అవేర్ నెస్ వాక్




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక నిర్వహించినట్లు ఐఎస్‌సీసీఎం హైసదరాబాద్ చాప్టర్ ప్రతినిధి డా.మణిమాలరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'సెప్సి స్‌ను ఆపండి-ప్రాణాలు కాపాడండి' అనే అంతర్జా తీయ థీమ్‌తో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా సెప్సిస్ లక్షణాలు, ముప్పు కారకాలు, త్వరగా గుర్తించి చికిత్స, తదితరాల గురించి వివరించారు. సెప్సిస్ వల్ల ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్ల ప్రాణాలు పోతున్నాయన్నారు. ఐఎస్‌సీసీఎం ప్రతినిధులు, డా. శ్యాం సుందర్, డా.చందన, డా.వెంకట రమణ, డా.భవానీ ప్రసాద్, డా. శ్వేత తదితరులు పాల్గొని అవగాహన కల్పించారు.

## పేదల ఆరోగ్యం పై సర్కారు దృష్టి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కశంపేట్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** పేదల ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. అనారోగ్యం పాలై కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని లక్షలు ఖర్చుపెట్టిన పేద ప్రజలను ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని అన్నారు. మొత్తం 28 మంది లబ్ధిదారులకు 11 లక్షల 16 వేల 500 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ , మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి , నాయకులు లంకాల సురేష్ రెడ్డి , యెన్నం శ్రీధర్ రెడ్డి, రావుల పెంటయ్య, త్రిప్పిశెట్టి సుదర్శన్,తుమ్మల గోపాల్, నర్సింహులు, సుందరయ్య, భాస్కర్ నాయక్, నరసింహారెడ్డి, అమేర్ సురేష్, పాండు, లింగం యాదవ్, నర్సింహా పాల్గొన్నారు.



# ఆ నెత్తుటి మరకలకు 77 ఏండ్లు

- సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి,ముత్యాల యాది రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాటంలో చిందిన నెత్తురు మరకలని 77 ఏండ్లు పూర్తి నిండినయని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారీ, కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి లు అన్నారు. రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సిపిఐ ఆర్కే నగర్ శాఖ ఆధ్వర్యంలో శాఖ కార్యదర్శి భైరగోని రాజు గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి వీరు ముఖ్య అతిథిలుగా హాజరు అయ్యారు.ఈ సందర్బంగా సిపిఐ జెండాను అందోజు రవీంద్ర చారి ఎగురవేసి అమరుల చిత్రపటాలకి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.భారతదేశానికి స్వతంత్రం వచ్చిన ఏడాది తర్వాత తెలంగాణ ప్రాంతానికి నిజాం పాలన నుండి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. తెలంగాణ ప్రజలని బానిసలుగా చూస్తూ చిత్రహింసలకే గురి చేస్తున్న నిజాం పాలన నుండి విముక్తి చేయడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మొదలుపెట్టి తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం తేవటం వెనుక అనేకమంది త్యాగాలు రక్తం చింది ఉందని ఆ రక్తపు మరకలు తెలంగాణ గడ్డపై పడి 77 ఏళ్లు పూర్తి అయ్యిందని, ఇన్నేళ్లయినా ఆ పోరాట స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలని అన్నారు. అనంతరం ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బిజెపికి ఎటువంటి సంబంధం లేదని ఆ పోరాటం హిందూ, ముస్లింల మధ్య జరిగిన కొట్లాట కాదని తెలంగాణ ప్రజల అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కొరకు జరిగిన పోరాటమని తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుండి నేటి వరకు కూడా దేశంలోని పేద ప్రజలకు భూమి కొరకు ఇండ్ల కొరకు ఉపాధి కొరకు మౌలిక వసతుల కొరకే పేద ప్రజల పక్షన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర హరి సింగ్ నాయక్, కౌన్సిల్ సభ్యులు సైదులు ముదిరాజ్,ఆర్కే నగర్ శాఖ సహాయ కార్యదర్శి పేరాల గోపి,శ్రీలత సీనియర్ నాయకులు కారంపొడి నరసింహ, ఉప్పలయ్య, కనకయ్య,శోభన్ బాబు,మల్లేష్,యాకయ్య శైలజ,మల్లీశ్వరి, శ్రీకాంత్, ప్రభాకర్, రమేష్,చాంద్ బి,కనకవ్వ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టేందుకు 'పురోహితులు' ముందుకు రావాలి

- బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతిఒక్కరు సహకరించాలి
- బాల్య వివాహాలతో అమ్మాయి జీవితంలో ఎన్నో అనర్థాలు వస్తాయి
- సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్




**తాండూరు సెప్టెంబర్ 13(జనంసాక్షి):** బాల్య వివాహాలతో అమ్మాయిల జీవితాల్లో ఎన్నో అనర్ధాలు వస్తాయని సాధన ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ అన్నారు. శనివారం తాండూరు పరిధిలోని శ్రీ బావిగీ భద్రేశ్వర స్వామి, శ్రీ కాళికామాత, కోకట్ శ్రీ సాయిబాబా మందిరం, భూకైలాస్ దేవస్థానంలో బాల్య వివాహాలను నిర్మూలించాలని పురోహితులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేశ్ యాదవ్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో బాల్య వివాహాలను నిర్మూలించడానికి పురోహితులు, పాస్టర్లు, ఖాజీలు సహకరిం చాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా అమ్మాయి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత చెందక భవిష్యత్తులో వారి జీవితంలో ఎన్నో రకాల నష్టాలు జరుగుతాయని చెప్పారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు వయసు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలని స్పష్టం చేశారు. సమాజంలో బాల్య వివాహాలు జరిగితే చైల్డ్‌లైన్ 1098, పోలీస్ శాఖ 100 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా, శ్రీనివాస్ రెడ్డి, పురోహితులు కిరణ్, తిరుమలరావు, నర్సింహులు, జగదీశ్వర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గరామలింగేశ్వరస్వామిదేవాలయాన్నిసందర్శించిపరిశీలించిన అధికారులు దేవాల కమిటీ సభ్యులు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మంచాలమండలం ఆరుట్ల గ్రామ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో నవంబర్ 5 నుండి ప్రారంభం కానున్న జాతర సందర్భంగా బుగ్గరామలింగేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించి ఏర్పాట్ల పరిసరాలను పరిశీలించిన మంచాల వ్యవసాయ సహకారసంఘం చైర్మన్,వెదిరెహన్మంత్,రెడ్డి, తహసీల్దార్ వెంకటప్రసాద్, ఎంపీడీవో బాలశంకర్, మంచాల సిఐ మధు, దేవాలయ కమిటీసభ్యులతో కలిసి భక్తులకు ఎక్కడ ఏలాంటి వసతులు అవసరమో అడిగి తెలుసుకున్నారు.భక్తులకు ప్రసాదం కౌంటర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే స్థలాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా వ్యవసాయ సహకార బ్యాంకు చైర్మన్ వెదిరెహన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహ కారంతో బుగ్గలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద భక్తుల వసతులకు ఏర్పాటుచేసేపనులప్రారంభోత్సవానికిఎమ్మెల్యేమల్,రెడ్డిరంగారెడ్డిని ఆహ్వానిస్తాం అని అన్నారు.బుగ్గరామలింగేశ్వరస్వామిజాతరకు లక్షలాదిమంది భక్తులు దర్శనంచేసుకోవడానికివస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి, దేవాలయ కమిటీ సభ్యులు వెదిరెరమణరెడ్డి,అనంగాళ్లయాదయ్య, రమేష్, సురేష్, పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- ఇబ్రహీంపట్నం చేరుకున్న బస్సు యాత్ర




**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారు లకు ఇచ్చిన హామీలు 250 గజాల ప్లాటు మరియు ఉద్యమకారులకు పింఛను మరియు ఉద్యమకారులకు గుర్తింపు కార్డు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తెలంగాణలో ఉన్న 584 మండలాలలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టడం జరిగింది. బస్సు యాత్ర ఇబ్రహీంపట్నం రావడం తో వారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డబ్బికర్ శ్రీనివాస్ , విష్ణు వర్ధన్, జానకి రెడ్డి,శ్యామల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదగిరి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపెల్లి వీరేష్ కుమార్, ఉద్యమకారులు బుట్టి మహేందర్ , మాచర్ల శంకర్, వెంకటేష్ , శంకర్, రవి, కిషన్, జంగయ్య, యాదగిరి, శంకర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ ఆపరేటర్ల సంక్షేమమే టీఎంఓఏ ప్రధాన ఉద్దేశం

- రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల జీవన్ ప్రసాద్




**శామీర్ పేట్ (జనంసాక్షి):** మీసేవ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేయ్యడమే తెలంగాణ మీసేవ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రధాన ఉద్దేశమని రాష్ట్ర అధ్యక్షుడు భత్తుల జీవన్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం శామీర్ పేట్ లోని బృందావన్ ఇన్ హోటల్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో మాత్రమే చివరిసారిగా మీసేవ కమిషన్ పెంపు జరిగిందని గుర్తుచేస్తూ, ప్రస్తుతం పెంపు ఫైల్ సెక్షన్‌లో పెండింగ్ లో ఉందని దానిని వెంటనే క్లియర్ చేసి ఆపరేటర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వన్ బి, పహానా వంటి సేవలు తక్షణమే మీసేవ ద్వారా అందు బాటులోకి రావాలన్నారు. మీసేవ కమిషన్ పెంచి సుమారు 5 వేల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి ప్రతి మీసేవ కేంద్రానికి యు సి ఎల్ వెంటనే అందుబాటులోకి రావాలని కోరారు. ప్రత్యేక ప్రణాళికలతో మీసేవ కుటుంబాలను బలోపేతం చేసే చర్యలు ప్రభుత్వం చేపట్టా లన్నారు. ఇంటర్నెట్, బ్రాడ్‌బ్యాండ్, విద్యుత్ సరఫరాను ఉచితంగా మీసేవ కేంద్రాలకు అందించాలని పేర్కొన్నారు.ప్రతి ఆపరేటర్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ అందించాలని ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా జరుగుతున్న అవినీతి, మోసాలను అరి కట్టేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతిరోజు 8 నుండి 12 గంటల వరకు శ్రమిస్తూ ఆపరేటర్లు ప్రభుత్వ సేవలను నేరుగా ప్రజలకు అందిస్తున్నారు. అయితే తిరుగుబాటు లేని పరిస్థితుల్లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి సందర్భాల్లో మీసేవ కుటుంబాల సంక్షే మానికి ముందుకొచ్చి మద్దతు ఇవ్వాలి అని ప్రధాన డిమాండ్లు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్లు అశ్విన్ గౌడ్,లక్ష్మీనారాయణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు సాగర్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మీసేవా బాధ్యులు పాల్గొన్నారు.

# కెన్‌స్టార్ కొత్త తరం 5-స్టార్ వాటర్ హీటర్లు విడుదల

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ప్రముఖ గృహోపకరణాల ప్రధాన సంస్థ కెన్‌స్టార్ తన కొత్త 5-స్టార్ బిఈఈ రేటింగ్ పొందిన వాటర్ హీటర్ల శ్రేణిని ఆవిష్కరించినట్లు కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇవి 20శాతం ఎక్కువ వేడి నీరు, 40శాతం ఎక్కువ లైఫ్, అలాగే 10శాతం మెరుగైన హీట్ రిటెన్షన్ను అందిస్తాయని తెలిపారు. ఈ వాటర్ హీటర్లు స్విర్ల్ హీట్ టెక్నాలజీ, జర్మన్ బ్లూ సఫైర్ కోటింగ్, హై-డెన్సిటీ పీయూఎఫ్ ఇన్సులేషన్తో రూపొందించ బడ్డాయన్నారు. ఇవి ఆధునిక భారతీయ గృహ అవసరాలకు సరిపోయే విధంగా రూపకల్పన చేయబడ్డాయ న్నారు. 8-బార్ ప్రెజర్ కంపాటి బిలిటీ, 7-లెవెల్ సేఫ్టీ షీల్డ్, అలాగే 7 సంవత్సరాల ట్యాంక్ వారంటీతో వస్తున్నాయన్నారు. 'బాత్ బన్ జాయే' ప్రచారాన్ని ప్రారంభిస్తూ 'హీట్స్ ఫాస్ట్, మేక్స్ ఇట్ లాస్ట్' అనే బ్రాండ్ ప్రామిస్ వినియోగదారుల ప్రధాన అవసరాలైన వేగం, సామర్థ్యం, భద్రతలకు సమాధానం ఇస్తుందని తెలిపారు. 3 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు సామర్థ్యంలో లభించే ఈ కొత్త రేంజ్‌లో స్టోరేజ్, ఇన్‌స్టంట్, ట్యాంక్‌లెస్, గ్యాస్ హీటర్లు, అలాగే ఇమర్షన్ రాడ్లు ఉన్నాయన్నారు. అదనంగా, వుడ్ ఫినిష్తో ఉన్న ప్రీమియం ఆర్ట్ సిరీస్ మరియు నాలుగు రంగుల్లో లభించే ఒరిస్ సిరీస్ అందుబాటులో ఉన్నాయన్నారు.

# ఎన్ఐఆర్ఎఫ్-25 ర్యాంకింగ్స్‌లో కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీకి 26వ స్థానం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** భారత ఉన్నత విద్యలో తన నాయకత్వాన్ని నిరూపిస్తూ, కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఎఫ్- 25)'లో ర్యాంకింగ్స్‌లో దేశంలోని అన్ని విశ్వ విద్యాలయాలలో 26వ ర్యాంక్‌ను సాధించిందని కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాంకింగ్స్‌ను భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ విడుదల చేసిందన్నారు. దేశ వ్యాప్తంగా విద్యా సంస్థలను పారదర్శకమైన పద్ధతిలో బోధన, పరి శోధన, మౌలిక వసతులు, ప్లేస్‌మెంట్స్ వంటి వివిధ అంశాలపై ఈ ఫ్రేమ్‌వర్క్ ద్వారా మూల్యాంకనం చేసి ర్యాంకులు కేటాయించ బడతాయన్నారు. జాతీయ స్థాయి ర్యాంకింగ్‌తో పాటు, కేఎల్ యూని వర్సిటీ ఇంజినీరింగ్‌లో 35వ స్థానం, ఓవరాల్ కేటగిరీలో 46వ స్థానం, మేనేజ్‌మెంట్‌లో 70వ స్థానం పొందిందన్నారు. ఇది బహుముఖ రంగాల్లో ప్రతిభ కనబరిచే విశ్వ విద్యాలయమని మరల నిరూపించిందన్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామి ప్రైవేట్ ఇంజినీరింగ్ సంస్థగా తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుందన్నారు.

# ఘనంగా ఈఎస్ సీఐ పీజీ స్టడీస్ స్కూల్

## 2023-25 బ్యాచ్‌కు వీడ్కోలు




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ) లోని పీజీ స్టడీస్ స్కూల్ విద్యార్థుల 2023-25 బ్యాచ్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. విద్యార్థుల విద్యా ప్రయాణం లో ఒక ముఖ్యమైన అధ్యాయానికి ముగింపు పలికిన ఈ వేడుకను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగా, ఆనందంగా, భావోద్వేగపూరితంగా జరి పారు. ఈ వేడుకలో వర్ణరంజితమైన సాంస్కృ తిక కార్యక్రమాలు, ఆటలు, సంగీతం, నృత్య ప్రద ర్శనలు జూనియర్లు నిర్వహించగా, అవి కార్యక్ర మానికి ఉత్సాహాన్ని చేర్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఎస్ సీఐ డైరెక్టర్ డా.జి.రమే శ్వర్ రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యను విజయ వంతంగా పూర్తిచేసినందుకు అభి నందనలు తెలిపారు. పీజీ స్టడీస్ అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మానవత్వానికి మారుపేరు డాక్టర్ సంపత్ కుమార్

## – మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తాండూరు సెప్టెంబర్ 13(జనంసాక్షి):** మరోసారి డాక్టర్ సంపత్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు.శనివారం తాండూరు పట్టణం నెహ్రూ గంజ్ లో హమాలి పనిచేసే వార్డ్ నెంబర్ 2 భరత్ నగర్ చెందిన లాలప్ప అకాల మరణం చెందారు.అదేవిధంగా తాండూర్ మండలం కర్ణకోట్ గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన దంగే లక్ష్మప్ప కొడుకు దంగే చిన్న మరణించారు. ఇరువురి మృతుల కుటుంబ సభ్యులు బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్‌ను సంప్రదించారు.దీంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అంత్యక్రియలకు బీవీజీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయ ం అందించారు. దీంతో మృతుల కుటుంబ సభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ను దైవంతో సమానమని కృతజ్ఞతలు తెలిపారు.



# మండలంలో జోరుగా పేకాట



**మర్పల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మండలంలో పేకాట జోరుగా ఆడుతున్నారు. ఏ గ్రామంలో చూసినా పేకాట పేకాట రాయులే కనిపిస్తున్నారు. గ్రామాలు, నగరం తేడా లేకుండా పేకాట రాయుడు పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొని కుటుంబం వీధిన పడుతున్న పేకాటరాయులకు ఇంకా అర్థం కావడం లేదని భార్య పిల్లలు ఉపవాసాలు ఉండి ఇండ్లలో అప్పులు చేసి అప్పులను బాధ భరించలేక కొందరు మహానుభావులు ప్రాణాలకు తెగించి ప్రాణాలు పోగొట్టుకుని జీవితం వృధా చేసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని మండల ప్రజలు అంటున్నారు. సంబంధిత అధికారులు పేకాటరాయులను అరికట్టడం లేదని పేర్కొన్నారు. పేకాట ఆడడం వలన ఇంటి సంసారాలు కూలిపోయి అప్పుల బాధ భరించడం లేదని భార్య పిల్లలను భావించడం అత్తవారిండ్లకు వెళ్లి డబ్బులు తీసుకొని రమ్మనడం నివసించడం తల్లిదండ్రులను హింసించడం ఉన్న భూములను అమ్మడం అమ్మకపోతే అమ్మ నాన్నలను బెదిరించడం ఎటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. పేకాట ఎక్కువగా ఆడేది యువత ఆడడం జరుగుతుందని, పేకాట ఆడే యువతను అధికారులు అరికట్టి వారి వారి సంసారాలు రోడ్డున పడకుండా చూడాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. తల్లిదండ్రులు చెప్పే వినక అధికారులు చెప్పే వింటారని అధికారులు వారిపై చర్యలు తీసుకొని కేసులు చేస్తారనే భయంతో పేకాట ఆడటానికి భయాందోళనకు గురి అవుతారని పేర్కొన్నారు.

# ఓయూ పోలీస్ స్టేషన్ లో కేటీఆర్ పై ఫిర్యాదు చేసిన దయాకర్

**ఓయూ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** గ్రూప్ వన్ పరీక్షపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టిపిసిసి జనరల్ సెక్రెటరీ చనగాని దయాకర్ తీవ్రంగా స్పందించారు. కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ, నిరుద్యోగులతో కలిసి ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో ఆయనపై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కేటీఆర్ నాలుక కోస్తామని దయాకర్ హెచ్చరించారు. 'మూడు కోట్లు కొట్టు గ్రూప్ వన్ పోస్ట్ పట్టు' అని బీఆర్ఎస్ ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్ట్ చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**యాచారం, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** యాచారం మండలం, చింతపట్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పున్న రమేష్, మల్లేష్ లు ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలను గుర్తించిన విద్యాశాఖ అధికారులు సెప్టెంబర్ 05 జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఈ నెల 10 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతల ను మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హైదవ నిమంత్రణ్ ఫంక్షనాల్లో ఏర్పాటు చేసిన దిక్లోజెట్ స్టోరీస్ ఎగ్జిబిషన్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదికగా ఎగ్జిబిషన్ ఉంటుందన్నారు. ఇలాంటి ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేయడం ద్వారా నూతన ఉత్పత్తులను తెలుసుకోవడానికి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఫాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్ల కృష్ణవేణి, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయ నిధి

- కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్ కుమార్



**దోమ సెప్టెంబర్ 13( జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సండి అనిత కు 34000/- వేలు, మాణిక్య లక్ష్మి కి 13500/-వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపేట ఆనంద్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో స తమయ్యే నిరుపేదలకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి పెద్ద సహాయం అవుతుంది. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ ఎర్ర సారంగి, పిఏసిఎస్ సొసైటీ డైరెక్టర్ బ్యాగరి శ్రీనివాస్, కొత్తపేట రాఘవేందర్, ఎండీ సర్దార్, మొగులయ్య,మడుగు సుధాకర్, సంపెల్లి చెన్నయ్య, కారుకొండ నరేష్, చెన్నయ్య, వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్ల అద్దె ఆశ చూపించి కోట్లల్లో మోసం

- హ్యాపీ గ్రూప్ కంపెనీ భారీ మోసం
- 2.8 కోట్లతో నిందితుడు పరారీ



**మల్కాజిగిరి,సెప్టెంబర్13,(జనంసాక్షి):** హ్యాపీ గ్రూప్ ఆఫ్ కంపెనీ పేరుతో భారీ మోసానికి పాల్పడిన టేకి క్రాంతి కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కొత్త కార్లను తక్కువ ధరకే ఇప్పిస్తానని, వాటిని సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అద్దెకిచ్చి నెలకు రూ.50,000 అద్దె చెల్లిస్తానని చెప్పి దాదాపు 27 మందిని మోసగించినట్లు నేరెడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. బాధితుల నుంచి సుమారు రూ. 2.8 కోట్లు వసూలు చేసి, వారికి కార్లు ఇవ్వకుండా, అద్దె కూడా చెల్లించకుండా పరారయ్యాడని పోలీసులు చెప్పారు.బాధితుల ఫిర్యాదు మేరకు క్రాంతి కుమార్‌పై నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు తర్వాత నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని సిఐ తెలిపారు.



**కాప్రా (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ జ్యోతినగర్ కాలనీలో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు శనివారం స్థానిక కార్పోటర్ బొంతు శ్రీదేవి యాదవును కలిసి కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి మాట్లాడుతూ అధికా రులతో చర్చించి త్వరలోనే కాలనీకి సిసి రోడ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## ఘనంగా ట్రిటాన్ వాల్వ్స్ 50 ఏళ్ల విజయోత్సవాలు

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ఇండియాలో అతిపెద్ద ఆటోమొబైల్ టైర్ వాల్వ్ తయారీదారు, ప్రపంచ వ్యాప్తంగా పలు పరిశ్రమ లకు ప్రముఖ ఇంజనీరింగ్ భాగస్వామిగా ఉన్న ట్రిటాన్ వాల్వ్ లిమిటెడ్ తన 50 ఏళ్ల విజయో త్సవాలను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భం గా అనురాధ గోకర్ణ్ మాట్లాడుతూ ట్రిటాన్ 50 ఏళ్ల ప్రయాణం కేవలం కార్పొరేట్ మైలురాయి మాత్రమే కాదు, కలలు నిజమైన గాథ అని అభిప్రాయప డ్డారు. అదిత్య గోకర్ణ్ మాట్లాడుతూ ఈ విజయో త్సవం మా తల్లిదండ్రుల దూరదృష్టి, సంకల్పశక్తికి అంకితం అని అన్నారు. 1975లో స్థాపించబడిన ట్రిటాన్ వాల్వ్, ప్రస్తుతం భారత మార్కెట్లో 70 శాతం వాటా కలిగి ఉంది. రూ.488.37 కోట్ల టర్నోవర్‌తో పాటు 12 దేశాలకు సేవలు అందిస్తూ, ఆటోమొబైల్, ఏరోస్పేస్, హెచ్.వి.ఏ.సీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ వేడుకకు మైసూరు మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వాడేయార్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలకణి, ఆథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు స్వప్నిల్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మహారాజు యదువీర్ 'కోర్ స్ట్రెంత్' పుస్తకాన్ని రచయిత్రి రూపా పైతో కలిసి ఆవిష్కరించి, అందులోని భాగాలను వాచిం చారు. ట్రిటాన్ మైసూరు సృజనాత్మక వారసత్వా నికి,



భారత స్వావలంబన స్ఫూర్తికి ప్రతీకగా నిలి చిందని మహారాజు ప్రసంగంలో పేర్కొన్నారు. హాన రింగ్‌ది పాస్ట్, ఇన్‌స్పైరింగ్‌ది ఫ్యూచర్' పేరిట ప్రత్యేక ఫైర్‌సైడ్ చాట్ జరిగింది. ఇందులో నందన్ నీలకణి, స్వప్నిల్ జైన్, అదిత్య ఎం.గోకర్ణ్ పాల్గొని వ్యాపార భవిష్యత్తు, పరిశోధన ప్రాముఖ్యత, ప్రభుత్వ మద్దతు, వర్క్‌ప్లేస్ కల్చర్‌పై చర్చించారు.

## తాండూరు పట్టణంలో ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు

- రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు స్లేట్స్ పంపిణీ
- బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కేక్ కటింగ్

**తాండూరు సెప్టెంబర్ 13(జనంసాక్షి):** రాజ్యసభ సభ్యులు, జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు,బిసి పోరాట యోధుడు, ప్రజా ఉద్యమ నాయకులు ఆర్. కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 25వ వార్డు అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు చిన్నారులకు స్కూల్ బ్యాగులు, స్లేట్లు మరియు బిస్కెట్స్ పంపిణీ చేశారు. అలాగే బిసి మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్ మాట్లాడుతూ బీసీ జాతి ఆత్మగౌరవం కోసం అభివృద్ధి కోసం 50 ఏళ్లుగా అర్నిశలు పోరాడుతూ కోట్లాదిమంది గుండెల్లో నిలిచిన ప్రజా ఉద్యమ నాయకులు ఆర్ కృష్ణయ్య అని అన్నారు వారి త్యాగాలు ఆత్మవిశ్వాసం ధైర్యం బీసీ వర్గాల ఎదుగుదలకు మార్గదర్శక శక్తిగా నిలుస్తాయని ఆర్ కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో ప్రేరణతో వారి నాయకత్వంలో గత 20 ఏళ్లుగా పనిచేయడం చాలా సంతోషమని రాజ్



కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,రిటైర్డ్ ఎస్సై సాయప్ప బిసి రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్ జిల్లా బిసి నాయకులు గడ్డం వెంకటేష్, బిసి సోషల్ మీడియా ఇంచార్జి బస్వారాజ్, బీసీ మహిళా సంఘం ప్రతినిధులు అనిత, నరసమ్మ, మంజుల, విజయలక్ష్మి, జగదీశ్వరి మండలాల అధ్యక్షులు నరేందర్ బసంత్ కుమార్ బిసి నాయకులు గడ్డం వెంకటేష్, పరమేష్, టైలర్ రమేష్, అశోక్ ప్రజారాజ్యం,బాలాజీ ఠాకూర్, అజిత్ ఠాగూర్, జోసఫ్, గోపాల్, రాజు, బిసి యువ నాయకులు, బిసి మహిళాలు అంగన్వాడి టీచర్లు రత్నమాల, సుజాత పిల్లలు

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను మండల కార్యాలయం వద్దకు మార్చాలి

### శామీర్ పేట్ మాజీ ఎంపీపీ సీతారాములు గౌడ్

**శామీర్ పేట్ ( జనంసాక్షి):** ప్రైవేటు భవనంలో విధులు నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శామీర్‌పేట మండల కార్యాలయం ఆవరణలో సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం నడపడానికి చాలా వసతితోపాటు పార్కింగ్ స్థలం, అనేక వాణిజ్య షట్టర్లు ఇప్పటికీ ఖాళీగా ఉన్నాయని శామీర్ పేట్ మండల మాజీ ఎంపీపీ పల్లె సీతారాములు గౌడ్ అన్నారు. శామీర్ పేట్ లో మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను మండల పరిషత్ కార్యాలయాని మార్చితే ఇది మూడుచింతల్ పల్లి మండలం, తుంకుంట మునిసిపాలిటీ, జవహర్ నగర్ మునిసిపాలిటీ,



శామీర్‌పేట మండలాల మధ్యలో అందరికి అందుబాటులో ఉందని పేర్కొన్నారు. శామీర్ పేట్ దర్గా వద్ద ధాతల సహాయంతో కట్టిన చిన్న భవనం ఎవరికీ అనుకూలంగా లేకపోవడమే కాకుండా వాహనా లకు పార్కింగ్ స్థలం లేదని తెలిపారు. 1996 నుండి ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రైవేట్ భవనంలో సేవలను నిర్వహిస్తోందని అన్నారు.మండల కార్యాలయం వద్ద ఉన్న భవనం విక్రేతలు, కొను గోలుదారులు, గ్రామస్తులకు నమ్మకంగా ఉంది కాబట్టి ఈ కార్యాలయంను మండల కార్యాలయ ప్రాంగణానికి సమీపంలోకి తరలించాలని కోరారు.ఇక్కడ తగినంత పార్కింగ్ స్థలంతో పాటు డాక్యుమెంట్ రైటర్లు, జిరాక్స్ సెంటర్ల కోసం చాలా బిల్డింగ్ షట్టర్లు ఉన్నాయని, మూడు చింతల పల్లి మండలం మరియు షామిర్ పేట్ మండలాల మధ్యలో అందరికి అందుబాటు లో ఉందన్నారు. ఇప్పటికైనా రిజిస్ట్రార్ కార్యాలయంను మండల కార్యాలయం ఆవరణలోకి మార్చమని ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### పేదలకు బాసటగా నిలుస్తున్న ఉప్పల ట్రస్ట్ సేవలు



**తలకొండపల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య గత 3 రోజుల క్రితం మృతి చెందారు.నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు స్థానిక నాయకుల ద్వారా రూ,3 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా ఉండి ఆదుకుంటున్న ఉప్పల ట్రస్ట్ సేవలను గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు,బారాస గ్రామ పార్టీ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం చెన్నయ్య,మాజీ అధ్యక్షులు నిదురం యాదయ్య,కటికల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,వనం నరసింహ,నిదురం యాదయ్య, అజయ్, ఆవుల బాల కిష్టయ్య,నరేందర్,తిరుపతయ్య,తదితరులు ఉన్నారు.

## మోడ్రన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రతిభ

### స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటారు

**ఉప్పల్ సెప్టెంబర్ 13 ( జనంసాక్షి):** ఉప్పల్ జోనల్ లెవెల్ ఆధ్వర్యంలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ లో మోడ్రన్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఖోఖో విభాగంలో నాలుగు కేటగిరీల్లో మొదటి స్థానాలను కైవసం చేసుకోగా, వాలీబాల్ యు-17 బాలికల విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ విజయాలు విద్యార్థుల క్రీడా నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచాయి.

# నవాబ్‌పేట్ మండలంలో కాంగ్రెస్‌కు భారీ ఎదురుదెబ్బ

- **మాజీ వైస్‌ఎంపీపీతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక**



**మోమిన్ పేట సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** నవాబ్‌పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. మాజీ వైస్‌ఎంపీపీ బందయ్య గౌడ్‌తో పాటు అనేక మందిమాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఉపసర్పంచ్‌లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారుమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో అక్నపూర్ మాజీ సర్పంచ్ వేమ రెడ్డి, గేటువనంపల్లి మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, ఉప సర్పంచ్ బందయ్య యాదవ్‌లతో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది యూరియా కోసం రైతులు తిరుగుతున్నా, ఈ ప్రభుత్వం చీమకుట్టినట్టు కూడా కదలడం లేదు. ప్రజలన్నీ ఇప్పుడు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. రాబోయేది బీఆర్ఎస్ పాలనే" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్, సీనియర్ నాయకులు భరత్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మందుల విజయ్‌కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతికుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జగన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పట్లూర్ గ్రామ శివారులో ఒక వెల్చార్ దారి కోసం వాగు పైనుంచి రోడ్డు

- **అడ్డగోలు అనుమతులు?**
- **కబ్జా అయిన వాగును పట్టించుకోని అధికారులు**



**మర్పల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** వాగులు, వంకలు కూడా అక్రమార్కులకు ఆదాయ వనరులుగా మారుతున్నాయి. మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో ఓ ప్రైవేట్ వెంచర్‌కు దారి కోసం ఏకంగా వాగు పై నుండి రోడ్డుగా మార్చడం స్థానికంగా తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అక్రమంగా వాగు పై రోడ్డులు వేసిన 'ఆదూరి వెంచర్ గ్రూప్'పై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్లూర్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 231 లో 7 ఏకరాల్లో ఇటీవల ప్రారంభమైన ఆదూరి వెంచర్ గ్రూప్ అనే ప్రైవేట్ వెంచర్ తమ ప్లాట్లకు వెళ్లేందుకు వాగును అడ్డంగా పెట్టుకుంది. వెంచర్ యజమానులు భారీగా మట్టిని తరలించి, వాగు లో పెద్ద పైపులు వేసి , దానిపై ఒక రోడ్డును నిర్మించారు. ఈ అక్రమ నిర్మాణంతో సహజ వనరులు అయిన వాగు మయం అయింది. పంచాయితీ లెవెల్ లో అన్ని అతను ఉన్నాయని చెబుతూవున్న ఆన్లైన్లో మాత్రం గ్రామపంచాయతీ లెవల్ పర్మిషన్ నో అని చూయించడం ఎన్నో అనుమానాలకు తావిస్తున్నాయి.

**ఈ వెల్చర్ పై అధికారుల మౌనం దేనికి:** సాధారణంగా ఇలాంటి అక్రమ కట్టడాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఈ విషయంలో మౌనంగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. వెంచర్ యజమానులు స్థానిక నాయకులకు, అధికారులకు ముడుపులు చెల్లించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయమై అధికారులను సంప్రదించగా, వారు పరిశీలించడానికి సమయం లేదు. అని కాలయాపన చేస్తూ కాలం వెలదీస్తున్నారు ప్రభుత్వ ను కబ్జా వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. అక్రమంగా వేసిన రోడ్డును తొలగించి, వాగును యథాస్థానానికి తీసుకురావాలిఅని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బస్తీ వాసులతో శభాష్ అనిపించుకున్న విగ్నేష్ గౌడ్

- **చేవెళ్ల న్యూస్ వేదికగా ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న విగ్నేష్ గౌడ్**

**చేవెళ్ల, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** చేవెళ్ల మండల రేగడి ఘనాపూర్ గ్రామ పరిధిలోని వడ్డెర బస్తీకి వెళ్లే దారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టి కొట్టుకుపోయి బస్తీ వాసుల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమస్యను చేవెళ్ల న్యూస్ వేదికగా వివరించిన వెంటనే బీఆర్ఎస్ నాయకులు విగ్నేష్ గౌడ్ స్పందించి రేపు ఉదయం పనులు చేపడుతానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ శనివారం పైపులు వేసి మట్టి పోయించి వడ్డెర బస్తీ ప్రజల ఇబ్బందులను తొలగించి రాకపోకలు సాగింప చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులతో శభాష్ విగ్నేష్ గౌడ్ అంటూ అందరి సమక్షంలో శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు విగ్నేష్ గౌడ్ మాట్లాడుతూ...సమాజ సేవలో తనవంతు భాగస్వామ్యం ఎల్లప్పుడూ ఉంటుందని, సంపాదించిన దాంట్లో కొంతైనా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో చిన్న చిన్న కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో ఉంటానని, ఘనాపూర్ గ్రామంలోని వడ్డెర బస్తీ వాసుల రాకపోకలు నిలిచిపోయి పడుతున్న ఇబ్బందులను తీర్చడం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మునుముందు కూడా సేవ కార్యక్రమాలు చేసేందుకు ముందుంటానని పేర్కొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు

**చేవెళ్ల డిప్యూటి డిఏమ్ఎచ్ఓ నాగేంద్రబాబు**



**చేవెళ్ల, సెప్టెంబరు 13 (జనంసాక్షి):** ప్రభుత్వ మెడికల్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చేవెళ్ల డిప్యూటి డిఏమ్ఎచ్ఓ నాగేంద్రబాబు తెలిపారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రజావైద్యశాల (నర్సింగ్ హోమ్) వైద్యుల నిర్లక్ష్యం వలన గత మే నెలలో కేసారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనతో నర్సింగమ్ను గతంలో వైద్యాధికారులు నర్సింగ్హోమ్ను సీల్ వేశారు. అయితే అధికారులు వేసిన సీల్ వేసిన నర్సింగ్ హోమ్ సిబ్బంది ఓపెన్ చేసి మళ్లీ నర్సింగ్ హోమ్ నడిపిస్తున్న విషయం తెలుసుకున్న జిల్లా డిఏమ్ఎచ్ఓ ఆదేశాల మేరకు శనివారం చేవెళ్ల డిప్యూటి డిఏమ్ఎచ్ఓ నాగేంద్రబాబు చేవెళ్లలో నర్సింగ్ హోమ్ వద్దకు వెళ్లి మళ్లీ సీల్ చేశారు. నోటిషులను నర్సింగ్ హోమ్ కు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో జరిగిన ఘటన నేపథ్యంలోనే నర్సింగ్ హోమ్ సీల్ వేశామన్నారు. ప్రభుత్వ మెడికల్ నిబంధనలు ఉల్లంఘించి నర్సింగ్ హోమ్ యాజమన్యం మళ్లీ తెరవడం చట్ట వీరుద్ధమన్నారు. మెడికల్ నిబంధనల చట్టం 2010 ప్రకారం నర్సింగ్ హోమ్ కు రూ.5 లక్షలు జరిమాన విధించాలని ఉన్నతాధికారులకు నివేదిక అందించామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు, శంకర్పల్లి వైద్యులు పద్మవతి, వైద్యసిబ్బంది ఉన్నారు.

## కొడంగల్ ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాలలో తల్లిదండ్రుల సమావేశం



**కొడంగల్ ,సెప్టెంబర్ 13(జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలుర మరియు బాలికల వసతి గృహాలలో తల్లిదండ్రుల సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో తల్లిదండ్రులకు వసతిగృహాలలో అమలులో ఉన్న ఆహార మెనూ, వసతి గృహం ద్వారా విద్యార్థులకు అందజేయబడుతున్న వస్తువులు చదువు గురించి తల్లిదండ్రులకు తెలుపుతూ సందేహాలను తల్లిదండ్రులకు సవినయంగా వివరించారు.ఈ సమావేశం యందు ఎఎస్ సిడిఓ పాండు వసతిగృహ సంక్షేమ అధికారులు హన్మంత్ రెడ్డి, వరలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి ఎస్. సోమశేఖర్ వసతి గృహ సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్‌కు చివరి అవకాశం

- **కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సురేష్ బాబు**



**హయత్ నగర్, సెప్టెంబరు 13 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సు లో అడ్మిషన్స్ పొందాలని కోరుకునే విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్స్ లకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావలసింది గా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ పి. సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్‌ల వారీగా ఖాళీల వివ రాలు ఇలా ఉన్నాయి. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ 21 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ 45 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 31 సీట్లు, బిఏ తెలుగు మీడియంలో 40 సీట్లు , బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో 39 సీట్లు, మొత్తం కళాశాలలో అన్ని డిగ్రీ కోర్సులలో 176 సీట్లు ఖాళీగా ఉన్నాయని వారు అన్నారు. ఇంటర్ పూర్తి చేసుకొని డిగ్రీ అడ్మి షన్ కోసం దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్. నర్సింహ ను సంప్రదిం చాలని వారు తెలియజేశారు.

## జోడిమెట్లలో అమృతతుల్య బెల్లం చాయ్ హోటల్‌ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

**ఘట్కేసర్, సెప్టెంబర్ 13,(జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపాలిటీ జోడిమెట్ల చౌరస్తాలో ఎన్ హెచ్ 163 డ్రైవింగ్ ఇన్ సంస్కృతి అమృత తుల్య బెల్లం చాయ్ హోటల్ యజమాని మచ్చ సిద్ధాంత గౌడ్, మచ్చ పృథ్వీరాజ్ గౌడ్ చేత మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రారంబింపజేషారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... ఈ చాయ్ ప్రజలకు ఉతహాన్ని కలిగించి, వారి పనులు విజయవంతమయ్యేందుకు బెల్లం చాయ్ ఒక ధివ్య ఔషదం కావాలన్నారు. ఈ బెల్లం చాయ్ హోటల్ వల్ల ఎంతమంది ఆలోచనలు, తెలివి తేటలు పెరిగి పదోన్నతులు పొంది,హోటల్ దినదినం ఎదగాలంటూ..పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా యువ నాయకులు సామల సందీప్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కాన్టెస్టెడ్ క్యాండిడేట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నర్సింగ్ ముదిరాజ్, భోజిరెడ్డి, బాలు యాదవ్, విఙ్ఞేశ్వర్ గౌడ్, పాండు గౌడ్, సందీప్ రెడ్డి, మొగుళ్ల సంతోష్ గౌడ్, నవీన్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.





వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ మండలంలో పశువైద్య అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ నోహ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం పొందిన ఆయన, పశు పోషణ, వైద్య సేవల్లో అసాధారణ కృషి చేస్తూ, గ్రామీణ హృదయాల్లో శాశ్వత ముద్ర వేస్తున్నారు.

# పాడిరైతుల ఆశాకిరణం డాక్టర్ నోహ



## పశుపోషణ, వైద్యంలో నిష్కళంకమైన సేవలతో ప్రశంసలు



- డాక్టర్ నోహ కృషితో గ్రామాల్లో త్వరిత మార్పులు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రైతులకు ఉపాధి
- రైతుల హృదయాల్లో డాక్టర్ నోహ ప్రభావం
- కొడంగల్ పరిసరాల్లో గ్రామీణ ఆర్థిక బలోపేతం



**కొడంగల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలో పశువైద్య అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ నోహ స్థానిక రైతులకు ఆశాజనక భవిష్యత్తును రూపొందిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం పొందిన ఆయన పశుపోషణ, వైద్య సేవల్లో అసాధారణ కృషి చేస్తూ గ్రామీణ హృదయాల్లో శాశ్వత ముద్ర వేస్తున్నారు. డాక్టర్ నోహ మాట్లాడుతూ, కొడంగల్‌లో చేరిన రోజు నుంచి పశుపోషణ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని తెలిసిందన్నారు. తన టీమ్‌తో కలిసి కృత్రిమ గర్భధారణ (ఏఐ), టీకాలు, పోషకాహార మార్గదర్శకాల ద్వారా పాల దిగుబడిని 20-30 శాతం పెంచామని, గోర్లలో పెద్ద పశువులకు నివారణ చర్యలు, పిచ్చికుక్కలు, నట్టల వ్యాధుల నిర్వహణలో సేవలు అందించామని చెప్పారు. హరితహారం కార్యక్రమంలో ఆసుపత్రి, శాఖ కార్యాలయాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడ్డామని తెలిపారు.
మేలు రకం పశుగ్రాసం సాగు ప్రోత్సాహాలు, 75 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించడం ద్వారా రైతుల ఖర్చులు తగ్గించామని, కత్తిరించు యంత్రాలు, మినరల్ మిక్స్‌తో పశుపోషణను లాభదాయకంగా మార్చామని వివరించారు. డాక్టర్ నోహ సేవలు కొడంగల్‌లో ఎంతో మంది రైతులకు ప్రయోజనం చేకూర్చాయి. కృత్రిమ గర్భధారణ ద్వారా హోల్‌స్టీన్ ఫ్రీజియన్, జెర్సీ, ముర్రా జాతుల దూడలు పుట్టించి పశువుల జాతిని మెరుగుపరిచారు. ఇది పాల ఉత్పత్తిని పెంచి, రైతులకు అదనపు ఆదాయ మార్గాలు తెరిచింది. సబ్సిడీతో గ్రీన్ ఫాడర్ సాగు, కత్తిరించు యంత్రాలు, మినరల్ మిక్స్‌తో పశువుల ఆరోగ్యం మెరుగై, పశు మరణాలు 15 శాతం తగ్గి, రైతుల ఆదాయం 25 శాతం పెరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పశుపోషకులకు గొప్ప ఉపశమనం. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా నాణ్యమైన పశు జాతుల అభివృద్ధి, కృత్రిమ గర్భధారణ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కొడంగల్‌లో రైతులకు ఉచిత ఏఐ సేవలు అందాయి. నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ ద్వారా పశు బీమా, ఆహార సబ్సిడీలు, టీకా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయి. రైతు బంధు, గొర్రెల పంపిణీ, ఆర్‌కెవై పథకాల కింద ఆర్థిక సహాయం, గ్రాసం సాగు సబ్సిడీలు రైతులకు అందుతున్నాయి.
డాక్టర్ నోహ సేవలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఎస్పీ నారాయణరెడ్డి ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం అందజేశారు. గతంలో ఆయన జిల్లా ఉత్తమ వైద్య సేవా అధికారి, రాష్ట్ర స్థాయిలో ఏఐ కార్యక్రమ అమలు ఉత్తమత ప్రశస్తులు పొందారు. స్థానిక మున్సిపాలిటీ ఛైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, డాక్టర్ నోహ సేవలు కొడంగల్‌కు గొప్ప బలమని, గ్రామాల్లో మార్పు తెచ్చాయని ప్రశంసించారు. కలెక్టర్ ప్రతిక్ జైన్, ఆయన గ్రామీణాభివృద్ధికి మూలస్తంభమని అభినందించారు.
కొడంగల్ పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థికాభివృద్ధికి మూలస్తంభం. డాక్టర్ నోహ ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో అమలు చేస్తూ రైతులకు లాభాలు అందిస్తున్నారు. భవిష్యత్తులో ఎక్కువ ఏఐ కేంద్రాలు, శిక్షణ కార్యక్రమాలతో కొడంగల్ పశుపోషణ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాండూరు, పరిగి ప్రాంతాల్లో ఈ మోడల్ విస్తరణకు ప్రణాళికలు రూపొందుతున్నాయి. ప్రభుత్వం, అధికారుల సహకారంతో గ్రామీణ తెలంగాణ ఆర్థికంగా బలపడుతుందని డాక్టర్ నోహ తెలిపారు.







## శ్మశానంలో వ్యభిచారం.. నిర్వాహకురాలి అరెస్టు

**బేగంపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
శవాలను కాల్చే చోట వ్యభిచారం దందా వెలుగులోకి వచ్చింది. బేగంపేటలోని ధనియాలగుట్ట శ్మశాన వాటికలో కొంత కాలంగా ఓ మహిళ వ్యభిచారం నిర్వహిస్తున్నది. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీస్, బేగంపేట పోలీసులు దాడి చేసి.. నిర్వాహకురాలిని అరెస్టు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ధనియాలగుట్ట శ్మశాన వాటికలో స్థానికంగా ఉంటున్న దంపతులు అక్కడే వాచ్‌మెన్‌గా ఓ గదిలో ఉంటున్నారు. వాచ్‌మెన్ భార్య(39) కొంత కాలంగా పలువురి మహిళలతో గుట్టు చప్పుడు కాకుండా అదే ప్రాంగణంలోని ఓ గదిలో విటులను ఆకర్షించి వ్యభిచారం నిర్వహిస్తున్నది. ఆమెపై గతంలోనూ బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నట్టు పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి సమాచారం అందుకున్న పోలీసులు శ్మశాన వాటికలోని ఓ గదిపై దాడి చేయగా, మహిళ, విటుడు దొరికాడు.
నిర్వాహకురాలిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, ధనియాలగుట్ట శ్మశాన వాటిక నిర్వహణ ఇక నుంచి బేగంపేట సర్కిల్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం నిర్వహణలో ఉంటుందని సర్కిల్ డీసీ డాకు నాయక్ తెలిపారు. శనివారం సిబ్బందితో కలిసి శ్మశాన వాటికను పరిశీలించారు. కొంత కాలం వరకు ఉన్న కాంట్రాక్టర్ వెళ్లిపోయారని తిరిగి..కొత్త కాంట్రాక్టర్‌ను నియమించి నిర్వహణ కొనసాగిస్తామని తెలిపారు.

## మేధాలో మత్తు దందా

### పాఠశాలపై ఈగల్ టీం దాడులు

### ముడిపదార్థాలు, తయారీ యంత్రాలు స్వాధీనం

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** పాతబోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలలో మత్తు దందా వెలుగులోకి వచ్చింది. పాఠశాలపై ఈగల్ టీం దాడులు నిర్వహించి.. నిందితులను పట్టుకోవడంతో పాటు రూ. 40 లక్షల విలువ చేసే 4 కిలోల అల్ఫ్రాజోలం, ముడి పదార్థాలు, యంత్రాలను స్వాధీనం చేసుకున్నది. యాంటీ నార్కోటిక్ బృందం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతబోయిన్‌పల్లిలో నారాయణ యాదవ్‌కు చెందిన భవనంలో మేధా హైస్కూల్ నిర్వాహకుడు జయప్రకాశ్ గౌడ్ మరో ఐదుగురితో కలిసి పాఠశాల రెండో అంతస్తులో ఒకవైపు తరగతి గదులుండగా, మరో వైపు మత్తు




కలిగించే మాత్రలు, రసాయనాలను తీసుకొచ్చి అల్ఫ్రాజోలం తయారీ చేస్తున్నారు. అధికారులు చేసిన దాడిలో నులి పురుగుల మాత్రలకు ఇతర రసాయనాలు కలిపి గంటల తరబడి మత్తులో ఉండేందుకు నగరంలోని వివిధ కల్లు కౌంపౌండ్లకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. మేధా పాఠశాల నిర్వాహకుడు జయప్రకాశ్ గౌడ్ గదిలో మత్తు మందు మాత్రలు లభించినట్లు అధికారులు వెల్లడించారు.

## రైతుల యూరియా కష్టాలు తీర్చేది ఎప్పుడో..

**మొయినాబాద్ సెప్టెంబర్ 13 జనం సాక్షి :** దేశ చరిత్రలో యూరియా కోసం రైతులు ఇంతలా తిప్పలు పడ్డ పరిస్థితులు ముందెప్పుడు లేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రైతులు పడుతున్న కష్టాలను చూసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలన వల్ల పంటపొలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం ఆఫీసుల చుట్టు, అధికారుల చుట్టు రోడ్లపై బారులు తీరుతున్నార న్నారు. ఎదుగుదలలో వరి పత్తి పూత దశలో ఉందని యూరియా వేయకపోతే దిగుబడి రాదు అని రైతులు లబోదిబోమంటూ మొత్తుకుంటున్నా రైతులకు మాత్రం యూరియా కరువైందన్నారు. వరి పొట్ట దశలో ఉందని యూరియా చల్లకపోతే పంట వేసి వ్యర్థం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి విన్నవిస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రైతుల ఆవేదన చూస్తే గుండె తరుక్కుపోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాలు, మండలాలలో నెలకొన్న యూరియా సంక్షోభానికి రైతుల ఆగ్రహం నిదర్శనం అన్నారు. ఇది కాంగ్రెస్ తెచ్చిన సంక్షోభం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల రైతన్నకు యూరియా కష్టాలు మొదలైయ్యాయన్నారు. వేసినపంటలు చేతికి రావాలంటే పంటపొలాలలో రైతులు యూరియా చల్లవలసిందే అని తెలిపారు. కేసిఆర్ పాలనలో రైతులకు సకాలంలో సరఫరామైన యూరియాను ఇప్పుడు ఎందుకు చేయలేకపోతున్నారు. పాలకులు మారిన పాలసీలు మారిపోతాయా రైతుల కష్టాలు తీర్చని ప్రభుత్వం ఉండి ఏమి లాభమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా తెప్పించడంలో సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ సంక్షోభం ఏర్పడిందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఫామ్ ఆయిల్పై దిగుమతి సుంఖాన్ని పది శాతం తగ్గించడంతో ఫామ్ ఆయిల్ రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. యూరియా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల రైతులు కంటినిండ నిద్ర పోని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో యూరియా కష్టాలు తీర్చాలని ఆయా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## ఐటీ కంపెనీల సహకారంతో చెరువుల అభివృద్ధి


డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, స్థానిక వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువుల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో పాటు స్థానిక ఐటీ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు కోట్ల రూపాయలు వెచ్చిస్తూ సహకరిస్తున్నాయని అరికెపూడి గాంధీ అభినందించారు. ఇతర ఐటీ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు వచ్చి చెరువుల సుందరీకరణ, పరిరక్షణలో తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. జలవనరులు మానవ జీవనాధారమని, భవిష్యత్ సమాజ పురోగతికి భూగర్భ జలాలు కీలకమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

## ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్

రూపొందించిందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేది, వేతనాలు అందించేది ఇవేనన్నారు. ఈ పరిశ్రమలకు సాంకేతికత ఎంతో అవసరమన్నారు. అయితే, అది తరచూ అందుబాటులో ఉండదన్నారు. అందుకే, ఏఐ గ్లోబల్ కన్వెన్షన్ నిర్వహించినప్పుడు ఎంఎస్ఎంఈలు తమ కార్యకలాపాల్లో కృత్రిమ మేధను అనుసంధానం చేయడంకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించ డానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లను న్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. రెండు రోజులు జరిగే ఈ ఈవెంట్ పారిశ్రా మికవేత్తలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులను ఒకే వేదికపై చేర్చింది.

# వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ సమావేశంలో ఘర్షణ





పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

### 6 మందిపై కేసు నమోదు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్ వెంకటేశ్వర కాలనీలో రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం బాహాబాహీగా మారింది. ఇరు వర్గాల మధ్య వాదనలు వేడెక్కి దాడి ఘటనకు దారితీసింది.

మీటింగ్‌లో వాదనలు వేడెక్కి దాడి శనివారం జరిగిన సమావేశం వెంకటేశ్వర కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాలనీలో అభివృద్ధి పనులు ఏకపక్షంగా జరుగుతున్నాయని, అసోసియేషన్ ఏర్పడిన నాటి నుంచి ఒక్క సమావేశం కూడా నిర్వహించలేదని, సుమారు రూ.2 కోట్లు వసూలు చేసి అక్రమాలకు పాల్పడ్డారని కొందరు కాలనీవాసులు నిలదీశారు. మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు మాట్లాడుతూ ఒక్కసారిగా ఊగిపోయి, స్టేజ్ నుంచి దిగి రాజ్ కుమార్‌పై తన చేతి కడియంతో దాడి చేశారు. రాజ్ కుమార్ తలపై గాయమై రక్తస్రావమై కుప్పకూలాడు. తర్వాత అనుచరులు రాడ్లు, స్టిక్‌లతో దాడి చేయడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న నార్సింగ్

**బాధితుడు ఫిర్యాదు:**

బాధితుడు కె. రాజ్ కుమార్, అవినీతిని ప్రశ్నించినందుకే తమపై దాడి జరిగిందని, మాజీ కౌన్సిలర్ పట్టపగలు వీరంగం సృష్టించారని ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ బిట్లు పద్మారావు, అతని సోదరుని కుమారుడు బిట్లు బాబీ, షేక్ అరిఫ్ ఖాన్, విశ్వనాథ్, కోటేశ్వర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తో సహా 6 మందిపై నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అసోసియేషన్ అక్రమాలపై విచారణ జరిపి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**నిరాధార ఆరోపణలు : అధ్యక్షుడు ఖండన**

కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, తనపై చేసిన ఆరోపణలు నిరాధారమని ఖండించారు. కాలనీ అభివృద్ధి కోసం అత్యవసర సమయంలో మున్సిపాలిటీ నిధులు కేటాయించక పోయినప్పటికీ, తన సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టానని తెలిపారు. బిల్డర్లు, ఫ్లాట్ ఓనర్ల వద్ద రూ.40 వేలు వసూలు చేశానని ఆరోపణలు సరికాదని, సాక్ష్యాలతో నిరూపించాలని సవాల్ విసిరారు.

## సినీ ఫక్కీలో నాటకీయ దొంగతనం...



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** ముందుగా రచించుకున్న పథకం ప్రకారం సినీ ఫక్కీలో నాటకీయంగా 40 లక్షలు దోచుకున్న ఓ ముఠాను రాజేంద్రనగర్ జోన్ పరిధి శంకర్పల్లి పోలీసులు 24 గంటల్లో ఛేదించడం విశేషం. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి వెల్లడించిన వివరాల ప్రకారం... హైదరాబాదులో నివాసముండే రాకేష్ అగర్వాల్ అనే వ్యాపారి వికారాబాద్ పరిధిలో తన వ్యాపార లావాదేవీలలో లభించే సొమ్మును కలెక్ట్ చేయడానికి సాయిబాబా అనే వ్యక్తిని మేనేజర్ గా నియమించుకోవడం జరిగింది. సాయిబాబా నమ్మకంగా పనిచేస్తుండడంతో అతడికే పూర్తి స్వేచ్ఛనివ్వగా అతను గతేదాదిగా తనకు తెలిసిన మధు అనే ప్రైవేట్ కార్ డ్రైవర్ ను వికారాబాద్ రాకపోకల నిమిత్తం వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ నెల 11న సాయిబాబా మధు కు ఫోన్ చేసి 12వ తేదీన వికారాబాద్ వెళ్లి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకురావాల్సి ఉంటుందని చెప్పడంతో సరేనన్న మధు వెంటనే తన స్నేహితులైన విజయ్ కుమార్, ఎండి అజార్ కు సమాచారం అందించి నాటకీయ పద్ధతిలో సదరు సొమ్మును కొట్టేయాల్సిందిగా తెలియజేశాడు. అయితే దొంగిలించిన సొమ్మును తీసుకొని పారిపోవడానికి విజయ్ తన మరో మిత్రుడైన హర్షకు సమాచారం అందించగా అతను తన మిత్రుడైన అనుదీప్ అలియాస్ లడ్డు అనే జడ్చర్ల ప్రాంతానికి చెందిన మరో కార్ డ్రైవర్ ను ఇందుకోసం వినియోగించుకొని సొమ్మును ఎలా కొట్టేయాలన్నా దానిపై ఏకంగా రెక్కీనే నిర్వహించారు. ఈ క్రమంలో శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి హుస్సేన్పూర్ గేటు వద్ద జన సంచారం ఎక్కువగా లేకపోవడం, పారిపోవడానికి సైతం అనువైన మార్గంగా ఉండడంతో వారు ఈ ప్రదేశాన్ని నిర్ణయించుకొని అనుకున్న పథకం ప్రకారం యధావిధిగా మధు సాయిబాబా తో కలిసి వికారాబాద్ వెళ్లి ఓ వ్యక్తి వద్ద నుండి 40 లక్షల రూపాయలను వసూలు చేసుకుని తిరిగి వస్తుండగా హుస్సేన్ పూర్ గేటు సమీపంలోకి రాగానే వెనక నుండి వేగంగా వచ్చిన ఓ కారు సాయిబాబా మధు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టి అడ్డంగా నిలిపి అందులోని నల్లభై లక్షల సొమ్మును తీసుకొని వేగంగా ఉడాయించారు. అయితే సాయిబాబాకు ఏమాత్రం అనుమానం రాకుండా మధు అతనికి సహకరిస్తున్నట్లు నమ్మించాడు. కాగా తీసుకున్న సొమ్ముతో మధుకు సంబంధించిన మిగిలిన ఆరుగురు నిందితులు రెండు కార్లలో హైదరాబాద్ కు బయలుదేరి వెళ్లగా అనుకోకుండా అనుదీప్ అలియాస్ లడ్డును పోలీసులు అరెస్టు చేయడం అతడిచ్చిన సమాచారం ఆధారంగా మిగిలిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17 లక్షల 50 వేల రూపాయలను స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈ కేసులో అదుపులోకి తీసుకున్న వారిలో కాసుల మధు(27), తెల్లాపురం విజయ్ కుమార్(35), మహమ్మద్ అజార్(44), సాలెం హర్షవర్ధన్(29), షమీముల్లా(26), బంద్ర అనుదీప్(25), చెరుకుల దీపక్(25) తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యవంతమైన జీవితానికి ఐక్యత ఫౌండేషన్ కృషి

- **విజయవంతమైన సుంకిరెడ్డి-ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్..**
- **ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**




**తలకొండపల్లి సెప్టెంబర్ 13(జనంసాక్షి):** తలకొండపల్లి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి): జర్నలిస్టులు సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ, సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తారని, వారి ఆరోగ్య సంరక్షణ కోసం ఐక్యత ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్ మండలాల జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టులు తమ విధుల్లో నిరంతరం నిమగ్నమై ఉండటం వల్ల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని, అందుకే నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఈ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 110 మందికి సాధారణ ఆరోగ్య పరీక్షలు, కిడ్నీ, లివర్, షుగర్, రక్త నమూనా టెస్టులు ఉచితంగా నిర్వహించి, రిపోర్టులు అందించారు. ఆరోగ్య సమస్యలపై నిపుణులైన డాక్టర్ల బృందం సలహాలు, సూచనలతో పాటు ఆర్గానిక్ హెల్త్ కిట్స్ అందించారు. జర్నలిస్టులు ఆరోగ్యవంతంగా ఉండటం సమాజానికి అవసరమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. జర్నలిస్టులు మాట్లాడుతూ, తమ వృత్తి కారణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేని పరిస్థితిలో ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో సంతోషకరమని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, మల్లేష్ నాయక్, గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

### నేడు కల్వకుర్తిలో ఉచిత వైద్య శిబిరం

**జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన సుంకిరెడ్డి**

ఆదివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి,వెల్దండ,చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని జర్నలిస్టులను కోరారు.

### బీసీ నేత ఆర్ కృష్ణయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఈశ్వర్

**మర్పల్లి సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** శనివారం హైదరాబాద్ విద్యానగర్ బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్యకు బీసీ ఉద్యోగుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుల్జారం గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ జాయింట్ కన్వీనర్ ఈశ్వర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కోసం గత 50 సంవత్సరాల నుండి ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న బీసీ నేత ఆర్. కృష్ణయ్య జన్మదిన సందర్భంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి కుమారుడు ఆయన బాటలో నడుస్తున్న కుమారులు బిసి ఉద్యమ నేత డాక్టర్ అరుణ్ సన్మానం చేశారు. శ్రవణ్, బోయిన్, విఠల్, తదితరులు పాల్గొన్నారు